ఆత్మరక్షణ క్రీడలు దేహదారుఢ్యానికి, సమయస్ఫూర్తికి ఉపయోగం

ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ఆత్మరక్షణ క్రీడలు దేహ దారుద్యానికి, సమయస్ఫూర్తికి ఎంతగానో ఉపయోగపడతాయని శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆదివారం తన నివాసంలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఏపీ తైక్వాండో అసోసియేషన్ నిర్వహణలో విజయ నగరానికి చెందిన విన్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కోచ్ ల శిక్షణ కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్లను తన నివాసంలో విడుదల చేశారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. నిర్వాహకులు రవి మండ, వి ఆనంద చౌదరి, కోచ్ వినేషులు మాట్లాడుతూ జనవరి 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు విజయనగరంలోని ఎన్సిఎస్ థియేటర్ వెనుక గల ఇన్స్పైర్ స్కూల్ ఆవరణలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు పాల్గొనబోతున్నారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-రేగిడి: విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి ఆమదాలవలస మండలం పారంపేట పంచాయతీ కాయతాపల్లి గ్రామంలో సుమారు 20 ఎకరాలు వరి కుప్పలు, వరిచేల నూర్పు యంత్రం, ట్రాక్టర్ అగ్ని ప్రమాదంలో ఆహుతయ్యాయి. సుమారు 20 లక్షల పైబడి రైతులకు నష్టం వాటిల్లిందని తక్షణమే అగ్ని బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదు కోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు,నారు జనార్ధన్ రావు లు అన్నారు. ఆదివారం కాగితాపల్లి అగ్ని బాధిత ప్రమాద స్థలాన్ని రైతు సంఘం ప్రతినిధి బృందం సందర్శిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు మంది రైతులు దూబ దాలినాయుడు 11 ఎకరాలు, దూబ సంఘం నాయుడు 2.20 ఎకరాలు, గురవాన పకీర్ నాయుడు 2.5 ఎకరాలు, గురవాన సంఘం నాయుడు 2.4 ఎకరాలు మరియు గుండెల ఆనంద్ రావు దళిత పేద కౌలు రైతులు 2.6 ఎకరాలు వీరంతా పేద రైతులు ఈ అగ్ని బాధితుల రైతులకు గౌరవ జిల్లా కలెక్టర్ గారు మానవతా దృక్పథంతో స్పందించి ప్రభుత్వం ద్వారా పరిహారం ఇచ్చి రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో కిమిడి రామ్మూర్తి నాయుడు రౌతు గణపతి రావు,పెంకి గౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజ్ పేయి జీవితం స్ఫూర్తిదాయకం

బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర ఈశ్వరరావు

విశాలాంధ్ర-గజపతినగరం: అటల్ బిహారీ వాజ్పేయి జీవితం అని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర ఈశ్వరరావు అన్నారు. ఆదివారం గజపతినగరం బిజెపి పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని సంస్కరణల తో అభివృద్ధి పదంలో నడిపించారని అన్నారు. ఆయన ఒక శక్తి వంతమైన నాయకుడని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అరిసెట్టి ఏడుకొండలు మహిళా నాయకులు మండపాక బిజెపి నాయకులు కామేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడ్ని అభినందించిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈనెల 26 నుండి 28 తేదీలలో కాకినాడలో జరుగునున్న రాష్ట్రస్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలకు బొబ్బిలి నుండి యువకిషోర్ పాల్గొం టున్నట్లు బొబ్బిలి తైక్వాండో కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. 23వ తేదీ శుక్రవారం విజయనగరంలో రాజీవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో సెలెక్ట్ అవ్వడం జరిగింది ఈ క్రీడాకారుడు జిల్లా తైక్వాండో సెక్రెటరీ సిహెచ్ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది ఈ క్రీడాకారుడు రాష్ట్రస్థాయిలో పాల్గొనడంపట్ల టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన క్రీడాకారునికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

శంఖుస్థాపనలకే చంద్రబాబు పరిమితం

జెడ్పీ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: చంద్రబాబునాయుడు శంఖుస్థాపనలకే పరిమితమైన ముఖ్యమంత్రని,అభివృద్ధి పనులన్నీ వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగాయని విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. చంద్రబాబునాయుడు మూడు రోజు ల విజయనగరం జిల్లా పర్యటనలో అబద్ధాలు చెప్పి ప్రజలకు మోసగించాల నుకున్నారని, అయితే ఉత్తరాంధ్ర ప్రజలు అంత అమాయకు లు కారన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో మజ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. విజయనగరం జిల్లాకు చంద్రబాబునాయుడు చేసిందేమీ లేక పోవడం వల్లనే, ఎన్టిఆర్ హయాంలో జరిగిన పనులను సభల్లో ప్రస్తావిస్తున్నారన్నారు. అది కూడా ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎన్ టి ఆర్ పేరు వాడతారన్నారు.జిల్లాలో ఆయన పర్యటనంతా అబద్ధాలతో సాగిందని, నిజాం సుగర్స్, భోగాపురం ఎయిర్పోర్ట్, అంశాలతో పాటు తోటపల్లి పూర్తి చేసేనని చెప్పడం చూస్తే ఆయన ఎన్ని అబద్ధాలు చెప్పారో తెలుస్తోందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్కు కేవలం టెండర్లను మాత్రమే పిలిచారన్నారు. వారి హయాంలోనే చక్కెర కర్మాగారాలు, జూట్ మిల్లులు మూత పడ్డాయన్నారు. అశోక్ గజపతిరాజుకు, సుజయ్ కృష్ణ రంగారావుకు మంత్రి పదవులిచ్చి, బిసిలకు తాను న్యాయం చేస్తున్నాననడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి బొత్ససత్యనారాయణ, ధర్మాన వంటి వారికి పదవులిచ్చిన విషయం గమనించాలన్నారు. అసలు సంక్షేమ పథకాలు కొనసాగిస్తారో లేదా అనేది చంద్రబాబునాయుడు స్పష్టం చేయాలన్నారు. .ఇసుక అక్రమాలంటూ ఆరోపణలు చేస్తున్నారని, ఇసుక ఉచితంగా ఇస్తున్నామని తెలుసుకోవాలన్నారు. ఆరోపణలు చేయడం కాదని,ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. జిల్లాలో 2014 19లో 3 కరువు మండలాలుంటే, 2018 లో 27 మండలాల్లో కరువు మండలాలున్నాయని, బాబు కరువ కవలపిల్లలన్నారు. రానున్న ఎన్నికలలో 9 అసెంబ్లీ సీట్లు, మూడు ఎంపి సీట్లను తాము గెలుచుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు కెవి సూర్యనారాయణరాజు, నారాయణ మూర్తి రాజు పాల్గొన్నారు.

భీమసింగి తెరిపిస్తానని చంద్రబాబు హామీ

మండల టీడీపీ అధ్యక్షుడు స్వామినాయుడు వెల్లడి

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే భీమసింగి సహకార చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తానని తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని మండల టీడీపీ అధ్యక్షుడు పోలినర్తి స్వామినాయుడు తెలిపారు. చంద్రబాబు విజయనగరం జిల్లా పర్యటన విజయవంతం అయిన నేపథ్యంలో ఆదివారం భీమసింగిలోని స్థానిక మండల టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో స్వామినాయుడుతోపాటు ప్రధాన కార్యదర్శి దనియాల పైడిరాజు, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి కొత్తలి సూర్యారావు, సీనియర్ నేత సబ్బవరపు సత్యానారాయణలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ గజపతినగరం నియోజకవర్గ పరిదిలోని 12 గ్రామాలనుంచి దాదాపు 2500మందికి పైగా కార్యకర్తలు చంద్రబాబు సభకు తరలివచ్చారన్నారు. తమ నియోజకవర్గ ఇన్చార్జి డా. కె.ఎ.నాయుడు ఆద్వర్యంలో తామంతా గజపతినగరం వద్ద చంద్రబాబును కలిసామని, అలాగే భీమసింగి కర్మాగార కార్మికులు కూడా కలిసి తమ ఆవేదన తెలియజేసారన్నారు. భీమసింగిని తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తెరుస్తామని హామీ ఇచ్చారన్నారు. గత టీడీపీ హాయాంలో రూ.10కోట్లు మంజూరు చేస్తే వాటిలో ఈప్రభుత్వం కేవలం రూ.2కోట్లు మాత్రమే వినియోగించిందని, మిగిలిన సొమ్ము తిరిగి ప్రభుత్వానికి వెళ్ళిపోయాయన్నారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు, నేతలకు దన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డ అరాచకాలకు ప్రజలు చరమగీతం పాడతారనే సంకేతాన్ని చంద్రబాబు పర్యటన ద్వారా ప్రజలే తెలియజేసారన్నారు. గజపతినగరం ఎమ్మెల్యేగా డా.కె.ఎ.నాయుడు గెలుపు దాదాపు ఖరారైనట్లుగా భావిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో భీమసింగిటీడీపీ నేత మజ్జి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారిణి కొణదం ప్రీతి రాణించాలి..

- ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

- రాష్ట్రస్థాయిలో రాణించిన కొణదం ప్రీతికి నగదును అందించిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, రైల్వే ఉద్యోగి కొణదం ప్రీతి రాణించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆకాంక్షించారు. ఎస్.కోట మండలం, బొడ్డవరలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్ లో ద్వితీయస్థానం సాధించిన ఎస్.కోటకు చెందిన కొనదం ప్రీతి తనకి మొదటినుండి ఎంతగానో సహాయ సహకారాలు అందించిన జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, జాతీయస్థాయి క్రీడాకారిణి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజులను మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రీతి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రీతికి వైస్ ఎంపీపీ సుధారాజు రూ.5000/- వేలు నగదును అందించారు. అనంతరం రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ స్కూల్ గేమ్స్ అండర్-14 కు ఎంపికయిన ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ ఆకాడమికి చెందిన క్రీడాకారులు పి.సుమన్, ఎమ్. జాన్సన్, భానుప్రకాశ్, ఎమ్. డి.నిషాద్ ఫాతిమా, అర్.లక్ష్మీ ప్రసన్నలు ఈ నెల 26 నుండి 28వ తేది వరకు చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరగబోవు రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొంటున్న సందర్భముగా వారిని అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించి, వారి రవాణాఖర్చులకు రూ.5000/- ఆర్థిక సహాయం అందించారు. అలాగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 బ్యాడ్మింటన్ పోటీలలో తృతీయ స్థానం సాధించిన ఫ్రెండ్స్ బాడ్మింటన్ ఆకాడమీకి చెందిన బి.హారిక, పి.మౌనికలను అభినందిస్తూ వీరికి క్రీడాదుస్తులను అందజేశారు. క్రీడాకారుల విజయానికి కారకులయిన చీఫ్ కోచ్, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, కోచ్ లు ఎమ్.డి.అస్లాం, కె.సురేష్ లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు పి.గణేష్, శంకరరావు, ఎమ్.అప్పలరాజు లు పాల్గొన్నారు. ...

నేడు బల్లంకిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

మండల పార్టీ అధ్యక్షుడు జగ్గిబాబు

విశాలాంధ్ర-వేపాడ: నేడు మండలంలోని బల్లంకి సచివాలయం పరిధిలోని బల్లంకి గ్రామ పంచాయతీలో శృంగ వరపుకోట శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గిబాబు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని పెద్దలు, ఎంపీపీ, జడ్పీటీసీలు సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు అందరు తప్పనసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

రైలు నుండి జారిపడి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంరెల్లి వీధికి చెందినరాజాన చంటి (37) ఈనెల 24న విశాఖపట్నం నుండి సొంత గ్రామం బొబ్బిలి వస్తుండగా మార్గమధ్యంలో బొబ్బిలి మండలం గున్న తోట వలస గ్రామం సమీపంలో ప్రమాదవశాత్తు రైలు నుండి జారి పడి మృతి చెందినట్లు ప్రభుత్వరైల్వే హెడ్ కానిస్టేబుల్ బి ఈశ్వరరావు ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం బొబ్బిలి ప్రభుత్వా సుపత్రికి తరలించారు. మృతుడికి భార్య సంధ్యారాణి , ముగ్గురు పిల్లలు కలరు. కుటుంబాన్ని పోషించే కుటుంబ దిక్కు మృతి చెందడంతో చంటి కుటుంబం రోడ్డున పడిందని ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-భోగాపురం: ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో జాతీయ రహదారి ప్రక్కన నిల్చొని ఉన్న వ్యక్తి మృతి చెందాడు. చోడవరపు ఆదినారాయణ చిపురుపల్లి గ్రామం నుండి విశాఖపట్నంవెళ్తూ భోగాపురంలో కొంతమందిని తన కారులో ఎక్కించుకొని వెళ్ళుటకు గాను భోగాపురం ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రక్కగా వేచి చూస్తూ కారు డోరు వద్ద నిలబడి వున్న సమయంలో వెనక నుండి బలంగా ఒక ద్విచక్ర వాహనదారుడు ఢీ కొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆదినారాయణను చికిత్స నిమిత్తం భోగాపురం సీ.హెచ్. సీ కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్.ఐ కృష్ణ మూర్తి తెలిపారు. మృతుడి బావమరిది అయిన సిరెల పైడిరాజు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ కృష్ణ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం లో బడ్డుకొండ

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని అమకాం తదితర గ్రామాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పనాయుడు పాల్గొన్నారు. మూడేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించారు. ప్రభుత్వ పనితీరు గురించి వారిని అడగి తెలుసుకున్నారు. ప్రతి గడపకు వెళ్లి లబ్దిదారుల తలుపు తట్టి మరీ వారినీ ఆప్యాయంగా పలకరించి మన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో అందిస్తున్న సంక్షేమ ఫలాలను నేరుగా వారికి వివరించి వారు పొందుతున్న లబ్దిని గుర్తుచేస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చాక తమ ఇంటి పెద్ద కొడుకుగా, కన్న కొడుకు, పెద్ద అన్నగా మీ అందరినీ సాకుతున్నారని, మీకు అండగా నిలుస్తున్నారు అని తెలుపుతూ మీ అందరి ఆశీర్వాదాలు మన సీఎం జగన్ గారిపై మన వైసీపీ ప్రభుత్వం పై ఎల్లవేళలా ఉండాలని, మంచి మనసుతో దీవించాలి అని శాసనసభ్యులు అభ్యర్థించారు.కార్యక్రమంలో పాల్గొన్న డేంకాడ మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ బంటుపల్లి వాసుదేవరావు , వైస్ ఎం.పి.పి. తమ్మినాయుడు ,రొంగలి కనక సింహాచలం , సర్పంచులు, ఎం.పి.టి.సి.లు మరియు రాష్ట్ర డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

గ్రంధాలయాలు విజ్ఞాన కేంద్రాలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని గరుగుబిల్లి శాఖ గ్రంధాల నిర్వా హకులు నల్ల మధుసూదన్ రావు అన్నారు. ఆదివారం జిల్లా గ్రంధాల సంస్థ కార్యదర్శులు ఆదేశాల మేరకు గరుగుబిల్లి శాఖ గ్రంధాలయంలో చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది క్రీడా పోటీలు క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచన సలహాలను అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మధుసూదన్ రావు మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వీటిని విద్యార్థులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తును చక్కదిద్దుకోవాలన్నారు. .అదేవిధంగా కథల పుస్తకాలు శాస్త్ర సాంకేతిక రంగాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. గ్రంధాలయాల్లో క్విజ్ పోటీలు ఆటలు పోటీలు తదితరు కూడా నిర్వహించడం జరుగుతుందని వీటిలో విద్యార్థులు పాల్గొని వారి వారి మేధాశక్తిని పెంపొందించుకోవాలన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు ఉన్నారు. ముందుగా పిల్లలందరూ ఈరోజు క్రిస్మస్ శుభాకాంక్షలు క్రైస్తవ సోదరులు అందరికీ కూడా తెలియపరిచారు అనంతరం క్రీడలు పోటీలు జరిపితిమి ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వాడవాడలా క్రిస్మస్ సంబరాలు

టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పార్వతీపు రం రూరల్: పార్వతీ పురం లో టిడ్కో చైర్మ న్ జమ్మన ప్రసన్న కు మా ర్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి జమ్మన ప్రసన్న కుమార్ టిడ్కో చైర్మన్ క్రిస్మస్ సంద ర్భంగా వివిధ గ్రామాల నుండి వీటిచేసిన నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. వివిధ చర్చిల నుండి వీచేసిన మత పెద్దలు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలతో కలిసి నిరాశ్రయుల వసతిగృహంలో మహిళకు చీరలు మగవారికి బట్టలు మరియు ఫలములు అందించారు . ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎం పి టీసి లు సంఖ్యలో నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతానగరంలో ఘనంగా జరిగిన వేడుకలు

సీతానగరం : మండ లంలోని వాడ వాడ లా, అన్ని గ్రామాల్లో క్రిస్మస్ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. శనివారం అర్ధరాత్రి నుంచి అన్ని చర్చిలలో అలంకరణ జరిగి, విద్యుత్ దీపాలంకరణచేసి భక్తి శ్రద్ధలతో చర్చలలో ప్రార్థనలు చేశారు. ఆదివారం క్రిస్మస్ పండుగ కావడంతో పెద్ద ఎత్తున తరలివచ్చి చర్చలలో ప్రార్థనలు నిర్వహించారు. పెదబోగీలి, సీతానగరం, చినభోగీలి, బక్కుపేట,కాసాపేట,అంటిపేట, లచ్చయపేట, బూర్జ, పనుకుపేట, మరిపివలస, గుచ్చిమి, జోగమ్మపేట, నిడగల్లు, తామరఖండి, లక్ష్మిపురం, పెద అంకలం, గెడ్డలుప్పికొత్తవలస, గాదెల వలస తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించారు

బెలగాంలో ...

జమ్మాన ప్రసన్న కుమార్ క్రిస్మస్ సందర్భంగా వివిధ గ్రామాల నుండి విచ్చేసిన నాయకులు కార్యకర్తల సమక్షంలో పార్వతీపురం బెలగాం తన స్వగృహంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ చర్చిల నుండి విచ్చేసిన మత పెద్దలు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులు కార్యకర్తలతో కలసి స్థానిక రైతు బజార్ సమీపంలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలోని మహిళలకు చీరలు మగవారికి బట్టలు పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలోని కిష్టపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజవర్గ ఇన్చార్జి బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే చిరంజీవిలకు మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మండల్లాల అధ్యక్షులు జి రవికుమ్మార్ డి డి మోహన్ కే తిరుపతి పి వేణుగోపాల్ నాయుడు తోపాటు సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు కౌన్సిలర్లు గౌర్నాయుడ్ను వెంకట రామమూర్తి కాల్ మధుసూదన్ రావు కోల వెంకట్రావు కే ప్రదీప్ రవిశంకర్ ధనుంజయ్ రావు రాజశేఖర్ కార్తీక్ రెడ్డి శ్రీనివాసరావు గణేష్ కె ప్రసాద్ టి ప్రసాద్ రెడ్డి చిన్నానాయుడు రెడ్డి శిపి రామకృష్ణ తోపాటు నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పత్తులు ఇచ్చి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాట్లాడుతూరే అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దైవభక్తి కలిగిఉండాలని కోరారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సీతంపేట: మన్యం ప్రాం తంలో క్రిస్మస్ వేడుకలు క్రిస్టియన్ సోద రులు ఘనంగా ఆదివారం జరుపు కున్నారు. మండలంలో సామగండి అక్కన గూడ, మెట్టుగూడ, కొత్తగూడ జగత పల్లి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గత కొన్నిరోజులుగా క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రిస్టియన్ సోదరులు వేదిక ఏర్పాటు చేసుకొని భజనలు వైభవంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పాలకొండ ఎమ్మెల్యే కళావతి, తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ నిమ్మక జయ కృష్ణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు భూదేవి గేదెల జనార్దన్ రావు క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే జోగారావుకు శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ప్రజలు

అధికారులు, నాయకులు, అభిమానులు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురంటౌన్/బెలగాం/పార్వతీపురం రూరల్: నియోజక వర్గంలోని ప్రజలు, ప్రజా ప్రతినిదులు,అధికారులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు,అభిమానులు, పత్రికా విలేఖరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే అలజింగి జోగారావుకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టమస్ పండుగ సంధర్భంగా ఆదివారంనాడు తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని కూడా వారంతా స్వీకరించారు ఎమ్మెల్యే జోగారావుకు నియోజక వర్గంలోని పలువురు అధికారులు,పురపాలక సంఘం కౌన్సిలర్లుతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, మూడు మండలాల ప్రజా ప్రతినిధులు ఆయనకు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఆయనకు శుభాకాంక్షలు చెప్పినవారిలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వాకాడ నాగేశ్వరరావు,మూడు మండలాల, పట్టణ పార్టీఅధ్యక్షులు కొండపల్లి బాలు, బొంగు చిట్టిరాజు, బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, పురపాలక సంఘం అధ్యక్షులు బోను గౌరీశ్వరి , వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణీ, ఇందుపూరు గున్నేశ్వరరావు, మూడు మండలాల ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ రవనమ్మశ్రీరాములునాయుడు, గుడివాడ నాగమణి జగన్, జెడ్పీటీసీలు ఆలజింగి రవికుమార్, మామిడి బాబ్జి, బలగ రేవతి, ఏఎంసి చైర్మన్ మరడాన భాగ్యశ్రీ, వైస్ చైర్మన్ వానపల్లి శంకరరావు,డైరెక్టర్లు, వైస్ ఎంపిపిలు ఎస్ జగన్నాధం, పూడి శంకరరావు, పరువాడ విజయలక్ష్మి, తోడబండి సూర్యనారాయణలతోపాటు మూడు మండలాల క్రియాశీలక నేతలు, కుటుంబ సభ్యులు,సర్పంచులు, ఎంపీటీసీలు పలువురునేతలు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

ఆర్సీఎం చర్చిలో దర్శనాలకు బారులు

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక మెయిన్ రోడ్డులో గల ఆర్సీఎం చర్చిలో శనివారం అర్థరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. అలాగే వీరఘట్టం మండలం, మరియగిరిలో పట్టణ పరిధి కస్పావీధి, రెల్లివీధి, బాప్టిస్ట్ చర్చిల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వస్త్రదానాలు నిర్వహించారు. పట్టణ పురజనులు ఆర్సీఎం చర్చిలో దర్శనాలకు బారులుతీరారు. ఈ సందర్భంగా స్థానిక ఎ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు వి. కళావతి, విక్రాంత్, నగర చైర్పర్సన్ వై. రాధాకుమారిలు క్రిస్మస్ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

జైభీమ్ పార్టీ గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా గౌరినాయుడు

విశాలాంధ్ర-జామి: జిల్లాలోని గజపతి నగరం నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా జైభీమ్ భారత్ పార్టీ తరుపున అభ్యర్థిగా మానవహక్కుల సంఘం జిల్లా ప్రతినిథి కొత్తలి గౌరి నాయుడును ఆపార్టీ అధినేత జడశ్రావణఫ్కుమార్ ఎంపిక చేసారు. ఈ మేరకు గౌరినాయుడు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ జైభీమ భారత్ పార్టీ తన సేవలను గుర్తించి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తనను ఎంపిక చేయడం జరిగిందని, ఇది నాకు మరింత ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. తాను ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో సేవా కార్యక్రమా లను నిర్వహిస్తున్నానని, అలాగే ఎన్నికల నేపథ్యంలో బొండపల్లి మండలంలోని అంబటి వలస గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. గౌరినాయుడు స్వస్థలం జామిమండలంలోని తాండ్రంగి గ్రామం.

త్వరలో నియోజకవర్గ స్థాయి నడక పోటీలు

– జనవరిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

– గౌరవ సలహాదారు డాక్టర్ ఆర్.త్రినాథరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: త్వరలో ఎస్.కోట పట్టణం లోని క్రీడా మైదానంలో నియోజకవర్గ స్థాయి నడక పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు పుణ్యగిరి వాకర్స్ క్లబ్ గౌరవ సలహాదారు డాక్టర్ ఆర్.త్రినాథరావు స్పష్టం చేశారు. పుణ్యగిరి వాకర్స్ కార్యాలయం వద్ద వాకర్స్ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశం లో డాక్టర్ త్రినాథరావు మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులతో చర్చించి నడక పోటీల తేదీలు ప్రకటిస్తామని చెప్పారు. వాకర్స్ మాజీ గవర్నర్ ఎ. మల్లేశ్వరరావు మాస్టారు మాట్లాడుతూ జనవరి 2వ వారంలో ఉచిత వైద్య శిబిరం పుణ్యగిరి వాకర్స్ క్లబ్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిబిరానికి హాజరుకానున్న వైద్యాధికారుల వివరాలు త్వరలోనే పత్రికాముఖంగా తెలియజేస్తామన్నారు.

వాకర్స్ కొత్త కార్యవర్గం ఏర్పాటు..

పుణ్యగిరి వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడిగా బుగత వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడిగా ఏ.మల్లేశ్వరరావు, కార్యదర్శిగా డబ్ల్యు.ఎన్. శర్మ, గౌరవ సలహాదారులుగా డాక్టర్ ఆర్.త్రినాథరావు, రెడ్డి వెంకన్న, మళ్ల రామకృష్ణ, జీఎస్ నాయుడు, ట్రెజరర్ గా సీహెచ్.సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా రాయవరపు అప్పలనాయుడు, మోపాడ రమణ (స్పైట్స్ షాపు), సంయుక్త కార్యదర్శిగా పొట్నూరు శ్రీరాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మానవహక్కుల సంఘ విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా 'జె.ఉమ'

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఆంధ్రప్రదేశ్ మానవహక్కుల కౌన్సిల్ ఆఫ్ ఇండియా విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా ఎస్.కోట పట్టణానికి చెందిన జెర్రిపోతుల ఉమ ఎన్నికయ్యారు. ఏపీ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఉమ ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తానని, ఎవరి హక్కులకైనా భంగం కలిగినప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కాగా ఏపీ మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జెర్రిపోతుల ఉమ ఎన్నిక కావడం పట్ల ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జెర్రిపోతుల మురళి, జిల్లా ఎన్జీవో నాయకుడు ఎస్.వి.సుధాకర్, ఎస్.కోట పుణ్యగిరి వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బుగత వెంకటేశ్వరరావు, డబ్ల్యు.ఎన్. శర్మ, గౌరవ సలహాదారు డాక్టర్ ఆర్.త్రినాథరావు, విలేకరుల సంఘ అధ్యక్షుడు డీకే నాయుడు, దేవి కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం

విశాలాంధ్ర-గజపతినగరం : బొండపల్లి మండలంలోని గోటాం గ్రామంలో గల సత్య ఫంక్షన్ హాల్ వద్ద గల లేఅవుట్ లో వైఎస్ఆర్సిపి గజపతినగరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీటీడీ బోర్డు చైర్మన్ విజయనగరం జిల్లా కోఆర్డినేటర్ వై వి సుబ్బారావు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సత్యనారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఎమ్మెల్సీలు రఘురాజు డాక్టర్ సురేష్ బాబు గజపతినగరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ముఖ్య అతిథిగా హాజరవుతా రన్నారు. కావున నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుంచి ఎంపీపీలు జడ్పిటిసిలు ఏఎంసీ చైర్మన్ డైరెక్టర్లు పిఏసిఎస్ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు రాష్ట్ర జిల్లాస్థాయి నామినేటెడ్ డైరెక్టర్లు కొత్తగా నియామకం కాబడిన సచివాలయాల కన్వీనర్లు పార్టీ ప్రముఖులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు

రాముడి పాత్రను వధించిన వ్యక్తులు, సంఘాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: రామాయణాన్ని క్రమ పద్ధతిలో వక్రీకరించి రాముడి పాత్రను వధించిన వ్యక్తులు, సంఘాలపై చర్యలు తీసుకోవాలని పలు సాంస్కృతిక సంస్థలు, రచయితలు ఆదివారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ విజయ భవన సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి ఎ.గోపాలరావు, సహజ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ఎస్.కె.బాబు మాట్లాడుతూ సమాజంలో త్వరితగతిన పరిచయం పొందడానికి కొంతమంది రచయితలు రామాయణాన్ని హీనంగా చూపిస్తున్నారని అన్నారు. 'రామం-భజే శ్యామలం' పుస్తకం గొప్పతనం, సమాజ ఆవశ్యకతను వివరిస్తూ అన్ని వాస్తవాలతో ప్రచురించిన రచయిత కోవెల సంతోష్‌కుమార్‌ను అభినందించారు. "రాముడు మరియు సీతపై అవమానకరమైన వ్యాఖ్యలతో పుస్తకాలు రాసిన కొంతమంది రచయితలకు గతంలో కూడా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయి. ఇది నిజంగా దురదృష్టకరం. రాముడి గొప్పతనాన్ని యువ తరాలకు తెలియజేసేలా ప్రభుత్వం అలాంటి పుస్తకాలను నిషేధించాలి, ఎవరి పాత్ర వారికి స్ఫూర్తినిస్తుందని శ్రీకుమార్ అన్నారు. పలువురు రచయితలతో పాటు రామతీర్థం, రామనా రాయణం వంటి శ్రీరామ ఆలయాలను సందర్శించి ఆయా ఆలయ అధికారులకు పుస్తకాలను అందించారు.

ఏడూ కోవెళ్ళలో ఘనంగా తిరుప్పావడ సేవ

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : పట్టణం లోని స్థానిక బాబామెట్ట శివ పంచాయతన దేవాలయం(ఏడూ కోవెళ్లు) లో వెంకటేశ్వర స్వామి వారికి ధనుర్మాసం సందర్భంగా 40 కేజీలు పులిహోర, ఇతర మధుర ఫలాలు, స్వీట్స్ తో కలిపి ఆయన స్వరూపంలో తయారుచేసి తిరుప్పావడ సేవ నిర్వహించారు. ఆదివారం వేకువజామున గోదాదేవి కి, స్వామి వారికి ప్రేత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఈ తిరుప్పావడ సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ సేవలో పాల్గొని స్వామివారి కీర్తనలు ఆలపించారు. ఈ ధనుర్మాసం నెల రోజులు ప్రతి రోజు ప్రేత్యేక కార్యక్రమలు నిర్వహిస్తానట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమల్లో పాల్గొనలి అని విజ్ఞప్తి చేశారు.అనంతరం అర్చకులు భక్తులు కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల ఆచార్యలు, ఆలయ కమిటీ అధ్యక్షులు కె.ఏ.పి.రాజు(శివ), కార్యదర్శి శివ కుమార్, కోశాధికారి సాంబమూర్తి, నారాయణ రావు, తేజశర్మ, సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలతో చాకిరీ చేయించుకుని రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యం, కనీస వేతనం 26,000 ఇవ్వకపోవడం అన్యాయమని ఆమె అన్నారు. ముఖ్యంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం సంక్షేమం కుదింపు పేరుతో ఐసిడిఎస్ ప్రాజెక్టు లను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పందుతుందని అన్నారు. ఐసిడిఎస్ ను రక్షించుకోవడం కనీస వేతనం 26,000/- రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్స్ సౌకర్యం సాధించుకోవడం మన ముందున్న కర్తవమని దానికోసం ఎటువంటి పోరాటాల కైనా అంగన్వాడిలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జనవరి 9 ఎమ్మార్వో ఆఫీసుల ముందు ధర్నాలు, జనవరి 25, 26, 27, ప్రాజెక్టు ఆఫీసుల ముందు ధర్నాలు, ఫిబ్రవరి 6 కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చలో అసెంబ్లీ లాంటి కార్యక్రమాలు జయప్రదం చేయాలని అంగన్వాడిలు పెద్ద ఎత్తున కదిలించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అర్బన్ అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు జె. కామేశ్వరి సెక్టార్ లీడర్లు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గం, డెంకాడ మండలం, చింతలవలస గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం ఉదయం మాజీ కేంద్ర మంత్రి టిడిపీ పొలిట్ బ్యూరో సభ్యులు..పూసపాటి అశోక్ గజపతి రాజు చేతుల మీదగా విగ్రహం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం ఇంఛార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు , రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు డెంకాడ మండలం మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర రావు భోగాపురం మాజీ ఎంపీపీ కర్రోతు బంగార్రాజు , డెంకాడ మండలం మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ, డెంకాడ మండలం టీడీపీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు విజయనగరం జిల్లా అధికార ప్రతినిధి ఐవీపీ రాజు , మాజీ సిహెచ్‌సి చైర్మన్ పతివాడ తమ్మినాయుడు, భోగాపురం మండలం పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, అధ్యక్షులు పతివాడ తారక రామా నాయుడు , తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పతివాడ శివరామ విద్య సాగర్ నాయుడు , డెంకాడ మండలం ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు , చింతలవలస తెలుగు దేశం పార్టీ నాయకులు పిన్నింటి రమేష్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు చిల్ల పద్మ , చింతలవలస గ్రామ ఉపసర్పంచ్ చీకటి సుహాసిని , పాలు శ్రీను , మాజీ సర్పంచ్ సవరవిల్లి సత్యవతి గారు, సవరవిల్లి మహేశ్ గారు, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా పర్యటన విజయవంతమైనందుకు కృతజ్ఞతలు

ఎస్.కోట ఇన్చార్జ్ కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-వేపాడ/లక్కవరపుకోట: విజయనగరం జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పర్యటనకు భారీగా తరలివచ్చి సహకరించి విజయవంతం చేసిన తెలుగు తమ్ముళ్ళకు, నాయకులకు కార్యకర్తలకు శృంగవరపుకోట ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం తమ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు శనివారం విజయనగరంలో జరిగిన భారీ బహిరంగ కార్యక్రమానికి సహకారం అందించిన శృంగవరపుకోట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి విచ్చేసిన టి.ఎన్.ఎస్.ఎఫ్ కు తెలుగు యువత కు, ఐటి డిపి కి, తెలుగు మహిళ లకు, అనుబంధ కమిటీ నాయకులకు అలాగే ముఖ్య నాయకులకు, పెద్ద ఎత్తున టీడీపీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, ప్రజలకు, చంద్రబాబు అభిమానులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు అందరూ కలిసి వేలాది సంఖ్యలో కార్లులోనూ, ఆటోలలోనూ, బైకులపై చలిని కూడా లెక్కచయకుండా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పేరు పేరున అందరికీ కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియ జేస్తున్నానన్నారు అలాగే రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరూ సైనికుల పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆమె కోరారు.

సీతానగరం ఎంపిపి ఉపన్యాసం బేష్

పార్టీపథకాల వర్ణనలో అమెకు సాటిలేరెవ్వరూ...

విశాలాంధ్ర-సీతానగరం: ఆమె సాదారణ మహిళ. గృహిణిగా ఉంటూ ఇంటిపనులు, పొలం పనులు చేస్తూ చేయిస్తూ ఉంటుందేది. ఆమె భర్త వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి అధ్యక్షుడుగా ఉండి ఎమ్మెల్యే జోగారావు అడుగుజాడల్లో నడిచే వాడు.అతనుచేసిన సేవలను పార్టీతో పాటు ఎమ్మెల్యే జోగారావు కూడా గుర్తించారు. సీతానగరం ఎంపీపీ పదవీ మహిళలకు రిజర్వ్ కావడంతో గృహిణిగా, పొలం పనులు చేస్తూ, చేయించే బలగ రవణమ్మకూ దక్కింది.

ఆమె పదోతరగతి వరకు మాత్రమే చదివింది. కానీ ఆమె మైకుపట్టుకుని ఇటీవల మాట్లాడుతుంటే ప్రసంగంలో మనమంతా మమేకం కావడం గమనార్హం. శనివారంనాడు పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు ఆద్వర్యంలో నియోజకవర్గంలోని సచివాలయ,వార్డు సచివాలయం కన్వీనర్లు సమావేశం పార్వతీపురంలో జరిగినప్పుడు ఆమె మాట్లాడిన తీరునుచూసి అంతా ఆశ్చర్య పోయారు. సాదారణ మహిళ ఇంత చక్కగా, అదురు బొదురూ లేకుండా బెంక కుండా నిరాటంకంగా మాట్లాడిన తీరును వారంతా అభినందించారు. ఎమ్మెల్యే జోగారావు, పార్టీపరిశీలకులుగా విచ్చేసిన శోభాహైమావతి ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు. మండలంలో జరిగిన వాలంటీర్ల సమావేశంలోను, మరో రెండు మూడు సమావేశాల్లో అమెకు అవకాశం ఇచ్చినపుడు వైఎస్సార్సీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, నవ రత్నాలు గూర్చి, పార్టీ అంశాలు గూర్చి మాట్లాడిన తీరును నిశితంగా పరిశీలించితే అమెకు ఎవరూ సాటిరారని స్పష్టంగా చెప్పవచ్చు. ఆమె మాటల్లో స్పష్టత కనిపించి వినాలని పిస్తుంది.ఆడది అబలకాదు... సబలని ఆమె మాటలలో కనిపిస్తుంది. సాధారణ మహిళ గా ఉండే రవణమ్మ ముందస్తు ప్రిపరేషన్ లేకుండా అనర్గళంగా మాట్లాడటం ఆశ్చర్య కరమని పిస్తుంది. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు రిజర్వేషన్లు ప్రభుత్వాలు కల్పించి పదవులుఇస్తున్న వారిస్థానాలను వారి భర్తలే అనుభవిస్తున్నారు. వారికి స్వేచ్ఛ నిస్తే వారు కూడా ఖచ్చితంగా పరిపాలనలో ముందంజలో ఉంటారని స్పష్టంగా కనిపిస్తుంది. ఏదేమైనా ఎంపిపి బలగ రవనమ్మ స్పీచ్ వెరీ ఎక్సెలెంటనీ మండల ప్రజాప్రతి నిధులు, నాయకులు అభినందించారు. మండల పరిషత్ పరిపాలనలో ముందు ముందు అమెకు అధికారులు మైక్ అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా ఆమెమంచి సూచనలు, సలహాలు ఇస్తారని స్పష్టంగా తెలుస్తోంది.

ప్రజా సమస్యలపై టీడీపీ నేతలు ఎందుకు పోరాటాలు చెయ్యలేదు..

లోక్ సత్తాపార్టీ జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ప్రసాద్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయనగరం జిల్లాలో అనేక కీలకమైన ప్రజా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు ఎందుకు ప్రజల తరపున పోరాటాలు చెయ్యలేదో జిల్లా ప్రజలకు చంద్రబాబు నాయుడు తన రోడ్డు షోలో చెప్పి ఉంటే బాగుండేదని లోక్ సత్తాపార్టీ విజయనగరం జిల్లా కార్యదర్శి కాంద్రెగుల ప్రసాద్ అన్నారు. ఎస్.కోట మండలంలోని లోక్ సత్తా పార్టీ కార్యాలయంలో ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెరిపించాలని కోరుతూ లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అఖిలపక్షంతో ఉద్యమం ఉవ్వెత్తు న నిర్వహిస్తే గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గ స్థాయి నేతలు, కార్యకర్తలు ఎందుకు పాల్గొనలేదని, జిందాల్ ఖర్మగారం కోసం భూములు ఇచ్చి నష్టపోయిన రైతుల కోసం తెలుగుదేశం పార్టీ నేతలు ఎందుకు పట్టించుకోకుండా ఉన్నారని, గత ఏడాది ప్రభుత్వంకి ధాన్యం ఇచ్చి నేటికీ డబ్బులు అందని రైతుల సమస్యలపై గాని, పంటలు నష్టపోయిన రైతుల కొసం గాని, వలసలు పోతున్న ప్రజలకోసం, మూత పడ్డ జ్యూట్ మిల్లులు కోసం, నిరుద్యోగ యువత కోసం కనీసం టీడీపీ జిల్లా నేతలు స్పందిం చలేదని ఆరో పించారు. ఇసుక మాఫియా, భూ కబ్జాల వివరాలు జిల్లాలోని మీ నేతలకు తెలియవా అని ఎద్దేవాచేశారు. చంద్రబాబు నాయుడుకి అన్నీ తెలిసే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, జిల్లాలో తెలుగుదేశం, వైఎస్సార్ పార్టీల వలన జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని, జిల్లాలో కొత్త నాయకత్వం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తీర ప్రాంతంలో ఔషధ పరిశ్రమలు ఉన్నా జిల్లా వాసులకు ఉపాధి లేదని, ఈ విషయంపై యాజమాన్యాలను నిలదీసే నాయకులు జిల్లాలో లేరని ఆవేదన వ్యక్తంచేశారు. చంద్రబాబు నాయుడు వాస్తవాలు మాట్లాడితే బాగుండేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కె.భాస్కర్ రావు, కె.వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబుకు ప్రతిభ్రమించి మాట్లాడుతున్నారు

గజపతినగరం ఎమ్మెల్యే అప్పలనరసయ్య

విశాలాంధ్ర-గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు మతిభ్రమించి మాట్లాడుతున్నారని గజపతినగరం ఎమ్మెల్యే అప్పలనరసయ్య అన్నారు. ఆదివారం గజపతినగరంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ ని చంద్రబాబు హయాంలో మూసి వేయగా దానికి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సుగర్ ఫ్యాక్టరీని తెరిపించారని గుర్తు చేశారు. చంద్రబాబుకు రాజకీయాలకు రాకముందు రెండు ఎకరాల భూమి ఉండగా మా కుటుంబానికి 75 ఎకరాల భూమి ఉందని తెలిపారు. అయితే ప్రస్తుతం చంద్రబాబుకు రెండు లక్షల కోట్లు ఆస్తి ఎలా సంపాదించారో చెప్పాలని ప్రశ్నించారు. అలాగే ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ విక్రయించారని అన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు బకాయిలు చెల్లించా మని తెలిపారు. విశాఖ పరిపాలన రాజధాని అయితే ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి అన్నారు. చంద్రబాబు కు వయసు పెరిగి మతిభ్రమించి మాట్లా డుతున్నారని అన్నారు. వెనుకబడిన జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. బీసీల కోసం మాట్లాడిన చంద్రబాబు బీసీలకు ఏం చేశారని వెనుకబడిన బీసీలకు పనిముట్లు అందజేయడమే తప్ప బీసీ నాయకులకు మంత్రి పదవులు ఇవ్వకుండా అశోక్ గజపతిరాజు సుజయ్ కృష్ణ రంగారావు కు మంత్రి పదవులు కట్టబెట్టారన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి తవుడు పిఎసిఎస్ అధ్యక్షులు ఆదినారాయణ వైసీపీ నాయకులు మక్కువ శ్రీధర్ బెల్లాన త్రినాధ రావు మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు కాదు...ఆధారాలు చూపండి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం : బొత్స సత్యనారాయణ, కోలగట్ల కు ఓటమి తప్పదంటున్న చంద్రబాబునాయుడు అసలు కుప్పంలో గెలుస్తానని ధైర్యంగా చెప్పగలరా అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రశ్నించారు. కుప్పం స్థానిక ఎన్నికలలో టిడిపిని ప్రజలు ఓడించారన్నారు. తాము ఎక్కడ కబ్జాకు పాల్పడ్డామని ఆరోపిస్తున్నారో, అక్కడే అశోక్ గజపతిరాజు రాజుతో ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించాలని సవాల్ విసిరారు. చంద్రబాబునాయుడు మూడు రోజుల జిల్లా పర్యటనంతా అబద్ధాలతో సాగిందని కోలగట్ల అన్నారు. తన హయాంలో జరిగింది చెప్పుకోవడానికి లేక, విమర్శలకు దిగుతున్నా రన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో గడపగడపకి కార్యక్రమంలో గర్వంగా ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు చెప్పగలుగు తున్నామన్నారు. మీరే ఇంటికైనా వెళ్లే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో టిడిపి ఉనికి లేదని, అందుకే తెలంగాణా లోనైనా పార్టీ వుండాలని ఖమ్మం లో మీటింగ్ పెట్టుకున్నా రన్నారు. చంద్రబాబు నాయుడు అవినీతి పాలనవల్లే ప్రజలు తిప్పికొట్టారన్నారు. రాష్ట్రంలో 30లక్షల ఇళ్లు ఇచ్చామని, సియెంట్, ఇసుక అందిస్తున్నా మన్నారు.అప్పట్లో అశోక్ బంగ్లాలో ఎన్టిఆర్ ను దింపే కుట్ర పన్నారని, శనివారం బంగ్లాలో బసచేసిన చంద్రబాబు నాయుడు ఏం కుతంత్రాలు చేశారోనన్నారు. ఆయన ఇంటికో ఉద్యోగమని ఇవ్వలేదని, జగన్మోహన్ రెడ్డి సచివాలయ ఉద్యోగాలు ఉద్యోగాలు కల్పించారన్నారు. ప్రజలను ప్రలోభపెట్టి అధికారం చేజిక్కించుకోలేరన్నారు. మహిళలపై అత్యాచారాలు టిడిపి హయాంలోనే జరిగాయని, మేము దిశ చట్టం తెచ్చామని మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని కోలగట్ల అన్నారు. విజయనగరంలో గత అభ్యర్థిని కాదని, అశోక్ గజపతి రాజును వెంట తిప్పుతు న్నారంటే, అశోక్ తప్ప కోలగట్లకు పోటీ కూడా ఎవరూ ఇవ్వలేరని భావించిన చంద్రబాబునాయుడు ,ఒక రకంగా ఓటమి ఒప్పుకున్నట్లేనన్నారు. తమపై అవినీతి ఆరోపణలు చేయడం కాదని,అవినీతిపై ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమన్నారు. విశాఖలో పరిశ్రమలు తరలిపోలేదని, త్వరలో ఇండస్ట్రియల్ సమిట్ కూడా నిర్వహించనున్నామని తెలిపారు.చెత్తపై పన్నువేసింది కేంద్రమని, చంద్రబాబునాయుడు కేంద్రాన్ని ఎందుకు నిలదీయలేకపోయారన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రాజేష్, వేణు,ఎఎంసి చైర్మన్ నడిపేనశ్రీను, మామిడి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంవీజీఆర్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ ముగింపు వేడుక

విశాలాంధ్ర-డెంకాడ: ఎం.వీ.జీ.ఆర్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థుల కేరింతల నడుమ కల్చరల్ క్లబ్ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ఆదివారం నిర్వహించారు. ఎం.వీ.జీ.ఆర్ సిబ్బంది, కుటుంబ సమ్మేళనం శ్రీమతి పి.సునీల గజపతి రాజు సమక్షంలో నిర్వహించబడింది. ఎం.వీ.జీ.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎల్. రాజు ప్రిన్సిపాల్‌గా తన 25 సంవత్సరాల ప్రయాణంలో కళాశాల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించి మూలస్తంభంగా నిలిచినందుకు సునీల గజపతి రాజు ఆయనని సత్కరించారు. తరువాత, ఎం.వీ.జీ.ఆర్ లో వారి సేవా జీవితంలోని కాలక్రమానుసారం గ్రూప్ ఫోటో సెషన్ నిర్వహించారు. శనివారం ఎ కళాశాలలో మెగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. వివిధ బ్రాంచ్‌ల బ్యాచ్‌లందరూ కలిసి అడ్మిన్ సిబ్బంది, డీన్‌లు మరియు డిపార్ట్‌మెంట్ హెచ్‌డిలు మరియు సిబ్బందితో తమ అనుభవాలను పంచుకుం టూ, తమ కళాశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రజతోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి సునీల గజపతి రాజు, డాక్టర్ కృష్ణ మూర్తి, సీనియర్ ప్రొఫెసర్ రిజిస్ట్రార్, తిరు వనంతపురం, రాజు, కామ్‌టెక్ సొల్యూషన్స్ -పూర్వ విద్యార్థి సమక్షంలో జేఎన్‌టీయూ-గురజాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాద రాజును ముఖ్యఅతిథిగా ఆహ్వానిం చారు. 25 ఏళ్లుగా విజయవంతంగా సాగుతున్న కళాశాలకు ముఖ్యఅతిథి అభినందనలు తెలుపుతూ రాబోయే సంవత్సరాల్లో మరిన్ని విజయాలు సాధించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గత 4 సంవత్సరాల బ్యాచ్ టాపర్లకు బంగారు పతకాలు మరియు నగదు బహుమతులు అందించాడు. అతను ఎంవీజీఆర్ 25 సంవత్సరాల జర్నీ సావనీర్‌ను విడుదల చేసి, దయాస్‌లోని ఇతర వ్యక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా సునీల గారు జీవీఆర్ ప్రసాద్ రాజుని సత్కరించారు. పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు ఉల్లాసమైన స్కిట్‌లు, అందమైన పాటలు, నృత్యాలతో కల్చరల్ నైట్ నిర్వహించి రజతోత్సవ వేడుకలను ఘనంగా ముగించారు. పూర్వ విద్యార్థులు, సిబ్బంది, ప్రస్తుత విద్యార్థులు తమ కుటుంబ సమేతంగా రజతోత్సవ వేడుకలను హృదయాల్లో నింపుకుని ఆనందించారు.

శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో రింగురోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు డాక్టర్ శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీసస్ యొక్క జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేవకన్యలు ,క్రిస్మస్ తాత, శాస్త్రవేత్తలతో పాటు వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరం విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ ఇంచార్జ్ పావని దేవి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం: పట్టణంలో భగవాన్ నగర్ వద్ద ఉన్న రవీంద్రభారతి పాఠశాల లో ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలను శనివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డి ఐ బంగారు బాబు ఏసుక్రీస్తు యొక్క జన్మదిన విషయాలను తెలియపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి శైలజ, ఏజీఎం శ్రీహరి డీన్ సంతోష్ హాజరయ్యారు. విద్యార్థులంతా విచిత్ర వేషాధారణతో అందరినీ అలరింప చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల పైడితల్లి భవన్ లో వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో, రింగురోడ్డు వద్ద ఉన్న నారాయణ పాఠశాల పైడితల్లి భవన్ లో క్రిస్ మస్ వేడుకలు జరిగాయి. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా జరిగే క్రిస్మస్ పండుగ వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయ రాలు ప్రభావతిదేవి విచ్చేసారు. పాఠశాలలో గ విద్యార్థులు రకరకాల వేషధారణలలో, శాంతాక్లాజ వేషధారణలో విచ్చేసారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏసు ప్రభూ జన్మవృత్తాంతంను విద్యార్థులకు ప్రభావతిదేవిగారు వివరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో క్రిస్మస్ వేడుకలు విజయవంతంగా జరిగాయి.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చర్చ్ లో ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: యేసుక్రీస్తు జన్మదినంను పురస్కరించుకుని ఆదివారం జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ చర్చ్ ల్లో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, క్రీస్తుని ఆరాధించారు. క్రీస్తు జననంలో గల శుభ వార్త సందేశంను సంఘ కాపరులు భకులకు వినిపించారు. ఆయా చోట్ల పేద ప్రజలకు వస్త్రాలు పంపిణీ చేశారు. విజయనగరం పట్టణంలోని సిమ్స్ మెమోరియల్ చర్చ్ లో జరిగిన క్రీస్మస్ వేడుకల్లో మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొని కేక్ కట్ చేసి, రాష్ట్రంలోని క్రైస్తవ సోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా రింగ్ రోడ్డులో గల క్రైస్ట్ కవనెంట్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. దైవజనులు రెవరెండ్ డాక్టర్ ఏం ఐజాక్, పాస్టర్ ఏం ఎస్ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో క్వయర్ వారు క్రీస్తు జన్మదిన సందేశం తెలిపేలా ఆరాధనా గీతాలను ఆలపించారు. స్థానిక కార్పొరేటర్ భర్త మహేష్ ఈ వేడుకలకు విచ్చేసి, క్రిస్మస్ కేకును కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డులో గల నిరుపేదలకు దైవజనులు ఐజాక్ సమకూర్చిన వస్త్రాలు, దుప్పట్లును వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ సందేశాన్ని దైవజనులు ఐజాక్ భక్తులకు భోదించారు. క్రీస్తు జననం లోకానికి మంచి శుభ వార్త అని, ఆ సందేశాన్ని ప్రచారం చేయాలని, క్రీస్తుని పూజించాలి, ఆయనకు పవిత్రమైన హృదయంను అర్పించాలని, క్రీస్తును వెంబడించాలని బోధన చేశారు. అదేవిధంగా కాళీఘాట్ కాలనీలో క్రైస్ట్ కవనెంట్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ ఎం సైమన్ సుధీర్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ భర్త పిన్నింటి సూర్య నారాయణ పాల్గొని క్రిస్మస్ కేక్ ను కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సైమన్ సుధీర్ ఆయన చేతుల మీదుగా పేదలకు వస్త్రాలు వితరణగా అందచేశారు.

కాంగ్రెస్‌కు ఎనలేని కృషి చేసిన వ్యక్తి ఎడ్ల ఆదిరాజు

డిసిసి అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేసిన వ్యక్తి ఎడ్ల ఆదిరాజని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ అన్నారు దివంగత ఎడ్ల ఆదిరాజు 54వ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేయడంతో పాటు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒలోపేతానికి కృషి చేసిన వ్యక్తి ఎడ్ల ఆది రాజ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్, రాష్ట్ర ట్రైనింగ్ సెల్ చైర్మన్ డోల శ్రీనివాస్, రెహమాన్, షరీఫ్, పి రాజు ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కుమరాంలో ఎమ్మెల్యే అప్పలనర్సయ్య పర్యటన

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం గ్రామంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్శయ్య మంగళవారం పర్యటిస్తారని మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ గొర్లె రవికుమార్, పార్టీ యువజన విభాగం ప్రతినిధి పిన్నింటి రవికుమార్‌లు తెలిపారు. కుమరాంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు, అలాగే కెజిబివి పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన బైజ్యూస్ ట్యాబ్‌లను అందజేస్తారన్నారు. మద్యాహ్నం 3గంటలకు నిర్వహించే ఈకార్యక్రమానికి సమీప ప్రాంతాల పార్టీ నేతలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరుకావాలని సూచించారు.